క్లుప్తంగా

జవహర్ బాల్ మంచ్ జిల్లా కో ఆర్డినేటర్‌గా వెంకటేశం



భువనగిరిటౌన్ : జవహర్ బాల్‌మంచ్ జిల్లా కో–ఆర్డినేటర్‌గా పట్టణా నికి చెందిన కొడారి వెంకటేష్ నియామిస్తూ జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కో– ఆర్డినేటర్ చెరుకు కిరణ్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్ : ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం ప్రకటించారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా చింతల శివ, కార్యదర్శిగా లావుడియ రాజులను ఎన్నుకున్నారు. జిల్లా సహా య కార్యదర్శులుగా పల్లె శివకుమార్, వేము ల నాగరాజు, ఈర్ల రాహుల్ ఉపాధ్యక్షులుగా కుకుట్ల శివాని, నరేష్, సాయినా థ్ ,కమిటీ సభ్యులుగా రాజు, ఉదయ్, శ్రీ నివాస్, జగన్ భవ్య, ఉదయ్ ప్రశాంత్ ఎన్నికయ్యారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా మధుగౌడ్



మధుగౌడ్

యాదగిరిగుట్ట: పట్టణ పరిధిలోని యాదగిరిపల్లిలో మంగళవారం బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడిగా మైలారుగూడెం గ్రామానికి చెందిన గుండ్లపల్లి మధుగౌడ్‌ను, ప్రధాన కార్యదర్శిగా యమ్మ మహేందర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా పట్టణ కమిటీ ఎన్నిక

మోత్కూరు : బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడ్ల రాము, ఉపాధ్యక్షులుగా గొడుగు చంద్రమౌళి, పోల్కం శివ, నిలిగొండ మత్స్యగిరి, బత్తుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా అన్నెపు సత్యనారాయణ, కార్యదర్శులుగా వడకాల దయాకర్, పురుగుల కృష్ణ, దొంతరబోయిన సత్యనారాయణ, కోశాధికారిగా వనం ఎల్లేష్, కార్యవర్గ సభ్యులుగా పురుగుల చిన్నకృష్ణ, ఆది లింగయ్య, అంబటి వెంకటయ్య, తవిటి హరినాథ్, వనం అంజయ్య, కాశగాని ఎలేంధర్, గట్టు మధులను ఎన్నుకున్నారు.

అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నర్సయ్య



నియామక పత్రం అందుకుంటున్న నర్సయ్య

మోత్కూరు : అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన బందారపు నర్సయ్య గౌడ్ నియామకమయ్యారు. నియామక పత్రాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్య అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌడ్‌ల సంక్షేమం, అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానన్నారు. సంఘం బలోపేతం కోసం పాటుపడతానన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామానికి చెందిన బీఎస్పీ భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి పల్లె లింగస్వామి మంగళవారం తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కొండమడుగు రాజు, బొల్లేపల్లి అనిల్, గుండు కృష్ణ, సోమవరపు రవి, బుడ్డ కృష్ణ, చింతకింది రమేష్, కోట మహేందర్, ఉపేందర్, కిరణ్, చందు తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

ఆత్మకూరు(ఎం): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో వాహనాల తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారు. మంగళవారం మండల పరిధిలోని కామునిగూడెం స్టేజీ వద్ద ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు లు వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన ధ్రువీకరణ పత్రాలు చూపని వాహనాలను సీజ్ చేశారు.

విశ్వవాణి చర్చి ప్రారంభం



చర్చి ప్రారంభిస్తున్న చైర్మన్ సెల్వరాజ్

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన విశ్వవాణి మందిరాన్ని మంగళవారం విశ్వవాణి నెట్ వర్క్ చైర్మన్ సెల్వరాజ్ ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్వవాణి నెట్ వర్క్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విల్సన్, జ్ఞానకుమార్, బిషప్ ఆనంద్ సింగ్, పి.జె.భక్తవత్సలం, ఫాలస్ పవర్, రెవరెండ్ ఆగస్టీన్, ఈ.రాబర్ట్, అభిడగ్లస్, సంఘ కాపరి ఈ.వెంకటయ్య పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

రాజాపేట : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో మంగళవారం ఏడీఏ పద్మావతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజాపేటలోని గ్రోమోర్, సాయిదుర్గా ఎరువుల షాపులతోపాటు రేణికుంట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు.

జోరుగా మట్టి దందా

- గోల్డెన్ ఫారెస్ట్ భూములపై కొరవడిన పర్యవేక్షణ
- యథేచ్ఛగా మట్టి రవాణా చేస్తున్న అక్రమార్కులు
- టిప్పరు మట్టికి రూ. 5వేల నుంచి రూ.10వేల పైనే..
- పట్టించుకోని అధికారులు



గోల్డెన్ ఫారెస్టు భూముల్లో మట్టిని తవ్వి టిప్పర్‌లో పోస్తున్న ఇటాచీ

బీబీనగర్: మండలంలో మట్టి దందా జోరుగా సాగుతోంది. మండలంలోని గోల్డెన్ ఫారెస్టు భూముల్లో మట్టి తవ్వి విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. ఎలాంటి మైనింగ్ అనుమతులు లేకపోయిన పగలు రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. మైనింగ్‌శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోతుండగా, రెవెన్యూ అధికారులు తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తుండడంతో అక్రమార్కులు యథేచ్ఛగా మట్టిని తవ్వుకుని అమ్ముకుంటున్నారు. అక్రమంగా తవ్వకాలు జరపడం సరికాదని ప్రశ్నించిన స్థానికులపై ఎదురుదాడికి దిగుతున్నారంటే మట్టి మాఫియా ఎంత రెచ్చిపోతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

మట్టి మాయం..

మండలంలోని రాఘవాపురం గ్రామ పరిధిలో సుప్రీం కోర్టు పరిధిలో ఉన్న సుమారు 300ఎకరాల గోల్డెన్ ఫారెస్టు సంస్థ భూములపై ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో మట్టి మాఫియా కన్ను ఆ భూములపై పడింది. ఇటాచీలు, జేసీబీలు పెట్టి పెద్ద టిప్పర్లతో ఇక్కడి మట్టిని తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒక్కో టిప్పరుకు రూ.5వేల నుంచి దూరాన్ని బట్టి రూ. 10వేల వరకు వసూలు చేస్తున్నారు. ఎలాంటి మైనింగ్ అనుమతులు పొందకుండా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గోల్డెన్ ఫారెస్టు భూముల్లోనే కాకుండా మండలంలోని ముగ్దుంపల్లి, జియాపల్లి, రాయరావుపేట, జంపల్లి, బీబీనగర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో మట్టిని గుట్ట చప్పుడు కాకుండా తవ్వి టిప్పర్ల ద్వారా రియల్ ఎస్టేట్ వెంచర్లకు మట్టిని అక్రమంగా తరలిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఇదంతా జరుగుతున్నా ఆ వైపు కన్నెత్తి కూడా చూడకుండా అధికారులకు అక్రమార్కులు అడిగినంత ముట్టజెబుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. అందుకే వారు అటువైపు రావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అనుమతులు లేకుండా మట్టిని తరలించొద్దు

మండలంలోని గోల్డెన్ ఫారెస్టు, ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో మట్టి తవ్వకాలు చేపడితే మా దృష్టికి తీసుకురావాలి. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

– శ్రీధర్, తహసీల్దార్, బీబీనగర్

కాంగ్రెస్ గెలుపునకు కృషిచేయాలి



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్: కాంగ్రెస్ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మేడికుంటపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం మాజీ ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఝిల్లంల సంజీవరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల మదార్ గౌడ్, యాదగిరిగౌడ్, సిరబోయిన మల్లేష్ యాదవ్, నెమ్మాని సుబ్రమణ్యం, భాస్కరుణి రఘునాథరాజు, వంగపల్లి మహేందర్, పార్టీలో చేరిన వారిలో కొత్తపేట చంద్రయ్య, పన్నాల బుచ్చిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అంజిరెడ్డి, బాలనర్సయ్య ఉన్నారు.

ఉపాధిహామీ కూలీల వేతనాలు పెంచాలి



మాట్లాడుతున్న చెక్క వెంకటేష్

మోటకొండూర్: ఉపాధిహామీ కూలీల వేతనాలు పెంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి మాట్లాడారు. ఉపాధిహామీ కూలీ వేతనం రోజుకు రూ.500లు ఇవ్వాలన్నారు. ఉపాధిహామీ పని ప్రదేశంలో వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో చెక్క రజిత, సత్తమ్మ, లలిత, యాదిలక్ష్మి, కిష్టయ్య, ఉపేంద్ర, భారతమ్మ పాల్గొన్నారు.

ర్యాలీని జయప్రదం చేయాలి : మల్లు లక్ష్మి



భువనగిరి టౌన్ : మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

భువనగిరిటౌన్ : ఈ నెల 19న సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థిగా ఎండీ జహంగీర్ నామినేషన్ వేయనున్న సందర్భంగా నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం దుంపల మల్లారెడ్డి గారి ట్రస్ట్ భవనంలో జిల్లా ఐద్వా జనరల్ బాడీ సమావేశం అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యల ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఎండీ జహంగీర్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు దోనూరు ని ర్మల, జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు బత్తుల జయమ్మ, దయ్యాల లక్ష్మి, మాయ రాణి, దయ్యాల ఉమా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : ఈ నెల 19న సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ నామినేషన్ వేయనున్న సందర్భంగా భువనగిరి పట్టణంలో నిర్వహించే ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

గుండాల : ఈ నెల 19న భువనగిరి లో నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పోతరబోయిన సత్యనారాయణ, గుండు వెంకటనర్సు, మద్దెపురం రాజు, ఎండీ .ఖలీల్, బత్తిని భిక్షం పాల్గొన్నారు.

ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం

ఆత్మకూరు(ఎం): సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని తుక్కాపురం, రహీంఖాన్‌పేటలో గ్రామాల్లో మంగళవారం ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, నాయకులు మల్లెల శ్రీశైలం, గాదె ఎల్లేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, దుబ్బాక జగన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామంలో సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ మంగళవారం సీపీఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మాజీ సర్పంచ్ రాసాల నిర్మల, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, రాసాల వెంకటేశ్, నరాల చంద్రయ్య, మద్దెపురం బాల్‌నర్సింహ, మచ్చ బాస్కర్, ఉడుత వెంకటేశ్, ఎంఏ రహమాన్ పాల్గొన్నారు.

పెట్టుబడిదారి వ్యవస్థకు కొమ్ముకాస్తున్న పార్టీలను ఓడించాలి

ఆలేరురూరల్ : పెట్టుబడిదారి వ్యవస్థకు కొమ్ముకాస్తున్న పార్టీలను ఓడించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జూకంటి పౌల్, బుగ్గ నవీన్, పిక్క గణేష్, తుల సయ్య, రాజు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



చౌటుప్పల్ : ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



భువనగిరి : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా ఆధ్వర్యంలో పట్టణంలోని కిసాన్‌నగర్‌లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వాస నర్సింగ్, లక్ష్మణ్, మహమూద్, భారతి,సంతోష్ పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్ గెలుపు ఖాయం

చౌటుప్పల్ : భువనగిరిలో బూర నర్సయ్యగౌడ్ విజయం ఖాయమని బీజేపీ ఓబీసీమోర్చా జాతీయ కమిటీ సభ్యుడు కడగంచి రమేష్ అన్నారు. మండల పరిధిలోని పంతంగి గ్రామంలో మంగళ వా రం నిర్వహించిన ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ గెలిచే అవకాశం లేకపోవడంతో బీజేపీపై అబద్ధపు ప్రచారానికి తెరలేపారని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మరింత దిగజారుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పాలకూర్ల జంగయ్యగౌడ్, అంతటి నరేష్, తొర్పునూరి దయాకర్, గుండెపురం నరేష్, బాతరాజు వెంకటేష్, మిర్యాల సంతోష్, రేఖ జంగయ్య, అంతటి శేఖర్, బండ శేఖర్, లింగస్వామి, సదానందం, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని పనకబండ గ్రామంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలోఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, బీజేపీ జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, దొంతి నర్సింహ్మారెడ్డి, పట్టణ నాయకులు ముత్తినేని తిరుమలేష్, జినుకల దశరథ, రమణ, మామిడాల యాకేష్, పోల్కం శివ, నల్ల మాళిరెడ్డి, పనకబండ నాయకులు నల్లపోగుల వెంకన్న, రహదారపు మల్లేషం పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు, కప్రాయిపల్లి, జగత్‌పల్లి, పెద్దగూడెంలో మంగళవారం భువనగిరి ఎంపీగా బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, పల్లెకాడి బస్వయ్య, గంగదేవి జంగయ్య, కృష్ణారెడ్డి, ఆవుల మచ్చేందర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలవ్యాప్తంగా అన్ని బూత్‌లలో మంగళవారం గడప గడపకు బీజేపీ ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, సురేష్, రాజు, లింగస్వామి, శివశంకర్, వినయ్, నవీన్, వెంకటేష్, జంగయ్య, శేఖర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటికారి కృష్ణ, పంపరి లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి మద్దతుగా నిలవాలి

రామన్నపేట : ప్రజలంతా బీజేపీకి మద్దతుగా నిలవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య అన్నారు. మంగళవారం బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని బోగారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్‌కుమార్, బోగారం గ్రామశాఖ అధ్యక్షుడు బద్దుల మల్లేశం, రచ్చ ఆనంద్, మద్దెపురి ఐలయ్య, దర్శన్, యాదగిరి పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు మెట్టు వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం చాయ్ పే చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానందగౌడ్, వంశీగౌడ్, ప్రదీప్, సాయి తేజ, గణేష్, సాయిదత్త, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

మోత్కూరు : అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరమని మోత్కూరు అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జ్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. మోత్కూరులోని శ్రీ లక్ష్మి నర్సింహ రెడ్డి ఆస్పత్రిలో మంగళవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరిగినప్పుడు పొడి ఇసుకను మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యుత్ ఫైర్ జరిగినప్పుడు ప్రథమంగా మెయిన్ స్విచ్ ఆఫ్ చేసిన తరువాత మంటలార్పడానికి ప్రయత్నించాలన్నారు. ఫైర్ అలారం, ఫైర్ స్మోక్, డిటెక్టర్లను అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది అమరేందర్‌రెడ్డి, నగేష్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని వినతి



ఈవీ.వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా పోర్ట్ పోలియో జడ్జి ఈవీ.వేణుగోపాల్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ బాలభాస్కర్‌లను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. సబ్ కోర్టు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. అదే విధంగా హైకోర్టు ప్రధానన్యాయమూర్తి కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, వాకిటి నర్సింహ రెడ్డి, ముత్యాల సత్తిరెడ్డి, తాడూరు పరమేష్, రాపోలు వేణు, మక్తాల నర్సింహ, పాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ : గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ వాణిశ్రీ అన్నారు. మంగళవారం మండలంలోని నర్సాపురం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ఆన్వల్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సక్కుబాయి, ఆయా నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

చేనేతరంగం అభివృద్ధికి కృషి

చౌటుప్పల్ : చేనేతరంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని డీసీసీబీ మాజీ డైరెక్టర్, నేలపట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి శ్రీనివాస్ అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిన వ్యవస్థలు త్వరలోనే సక్రమ మార్గంలోకి రానున్నాయన్నారు. ఈ నెల 11న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, సహకార సంఘాల స్థితిగతులను వివరించినట్లు తెలిపారు. ఆయన స్పందించి చేనేత కార్మికులకు ఏడాడంతా ఉపాధి లభించాలంటే చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. గత ప్రభుత్వం కక్షపూరితమైన సొంత ఎజెండా కారణంగా చేనేత రంగం కుదేలయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత రంగం, కార్మికులకు ప్రజా పాలనలో మంచి రోజులు రానున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గుర్రం రమాశంకర్, ఏలె భాస్కర్, చేరాల వేణు, జెల్ల సురేష్, వెంకటేశం, సత్తయ్య, రవి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలి

భువనగిరి రూరల్ : పట్టణంలోని స్వర్ణగిరి, రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోది రాందేవ్ అన్నారు. పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం డీసీపీ రాజేష్ చంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండెబోయిన సురేష్ యాదవ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోటేశ్వరి, బిజెపి నాయకులు సురేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తూకంలో మోసం చేసే వారిపై చర్య తీసుకోవాలి



మాట్లాడుతున్న కల్లెం రాఘవరెడ్డి

భూదాన్‌పోచంపల్లి : తూకంలో మోసం చేసే రైస్‌మిల్లర్లపై చట్టరిత్యా చర్యలు చర్య తీసుకోవాలని కోరుతూ డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైస్‌మిల్లు యజమానులు కాంటాలను తూకంలో తక్కువ వచ్చేటట్లు సెట్టింగ్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మిల్లర్లు ఏ గ్రేడ్ ధాన్యాన్ని బీ–గ్రేడ్ కింద కొనుగోలు చేస్తుండటంతో రైతులు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి తోట శ్రీనివాస్, నాయకులు కాసుల అంజయ్య, పక్కీరు మల్లారెడ్డి, నాగభూషణం, పెరుమాండ్ల దానయ్య, కాగు అంజయ్య, లింగాల మల్లేశ్, బందెల ఆనంద్, ఆకుల అంజయ్య, తోట బాబు, డ్యాగల కిష్టయ్య, సదానందం, పన్నీరు అంజయ్య, మెట్టు రాంరెడ్డి, భరత్, బందారపు నర్సింహ, కొడిసెల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

మోటకొండూర్ : నిద్రిస్తున్న మహిళ మెడలోని రోల్డ్ గోల్డ్ గొలుసును నిందితులు చోరీ చేశారు. ఈ ఘటన మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తాటికాయల అనిత(35) వేసవికాలం కావడంతో ఆరు బయట కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాత్రి నిద్రించింది. కాగా అర్ధరాత్రి 1గంటల ప్రాంతంలో గుర్తుతెలియని దొంగ అనిత మెడలోని చైన్‌ను లాక్కొని పారిపోయాడు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఉదయం డీసీపీ రాజేష్‌చంద్ర, ఏసీపీ రమేష్, సీఐ కొండల్‌రెడ్డి, ఎస్ఐ తేజంరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. బ్లాకలర్ టీషర్ట్ వేసుకున్న దొంగ తన మెడలోంచి రోల్డ్‌గోల్డ్ గొలుసు లాక్కొని పొలాల నుంచి పారిపోయినట్లు పోలీసులకు వెల్లడించింది.

పూరి గుడిసె దగ్ధం

రామన్నపేట: మండలంలోని మునిపంపుల గ్రామ పంచాయతీ పరిధిలోని బోటిమీదిగూడెంలో మంగళవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూరి గుడిసె దగ్ధమైంది. వివరాలు.. బోటిమీదిగూడేనికి చెందిన కళ్లెం యాదగిరి కుటుంబం పూరి గుడిసెలో నివాసం ఉంటున్నారు. మంగళవారం కుటుంబ సభ్యులు కూలీ పనులకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకొని దగ్ధమైంది. నిత్యావసర సరుకులు, దుస్తులు కాలిబూడిదయ్యాయి. యాదగిరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు.

శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబు



చౌటుప్పల్ : ముస్తాబైన సీతారామచంద్రస్వామి దేవాలయం



రామన్నపేట : సీతారామాంజనేయస్వామి దేవాలయం



ఆత్మకూరు(ఎం) : విద్యుత్ దీపాలంకరణలో శ్రీరామలింగేశ్వ స్వామి ఆలయం

చౌటుప్పల్ : శ్రీరామనవమి పర్వదిన వేడుకలకు పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం ముస్తాబైంది. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. బుధవారం శ్రీసీతారాముల కల్యాణం కోసం స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రాంగణంలో ప్రత్యేకంగా మండపం ఏర్పాటు చేశారు. భక్తులు ఎండ వేడిమిని తట్టుకునేలా కూలర్లు ఏర్పాటు చేశారు.

రామన్నపేట : మండలంలోని సిరిపురం శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయం శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబైంది. బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం, 18న రథోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ కట్ట దశరథరెడ్డి తెలిపారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు సింగారం, సిద్దాపురం, టి. రేపాక, రహీంఖాన్‌పేట, కూరెళ్ల, పారుపల్లిలో శ్రీరామ నవమి వేడుకలకు ఆలయాలను ముస్తాబు చేశారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండల పరిధిలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన పూజారి యాదయ్య(58) ఇటీవల తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పూజారి భిక్షం, అంబటి పెద్ద యాదయ్య, మధుకర్ రెడ్డి, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జక్క యాదిరెడ్డి(25) మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి పరామర్శించి రూ. 25వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆనంద్ యాదవ్, నాగుల సత్యనారాయణ, కుమార్ పాల్గొన్నారు.

సన్నాహక సమావేశానికి తరలిరావాలి

రామన్నపేట : నకిరేకల్‌లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి తరలి రావాలని నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ డి.వెంకటరమణారెడ్డి, మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి కోరారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో ఎంపీపీ పూస బాలమణి, జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న జగన్మోహన్, పున్న రమేష్, వనం చంద్రశేఖర్, బత్తుల కృష్ణగౌడ్, గోదాసు పృథ్వీరాజ్, మేడి రవిచంద్ర, మదూరి జ్యోతి, నర్సిరెడ్డి, అయ్యాడపు నర్సిరెడ్డి, జెల్ల వెంకటేశం, ఎండీ అక్రం, కూనూరు సాయికుమార్, ఎండీ జమీరొద్దిన్ పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రారంభం



ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్, ఆలయ చైర్మన్లు, భక్తులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ రామనవమి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గణపతిపూజ, పుణ్యాహవాచనం, ధ్వజారోహణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు–సంధ్య, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం–లత, ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి–సంధ్య, ధర్మకర్తలు కాంశెట్టి శ్రీదేవిచంద్రశేఖర్, గుర్రం విమలవెంకటేశం, పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, ప్రతినిధులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మంచికంటి భాస్కర్, బడుగు మాణిక్యం, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, దాచేపల్లి ప్రకాష్, బొబ్బిళ్ల శ్రీరాములు, మొగుదాల రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.